విశాలాంధ్ర ప్రకాశం జిల్లా

ఎస్సై వివాహ వేడుకల్లో ఎంపీటీసీ సుబ్బారెడ్డి

విశాలాంధ్ర-హనుమంతునిపాడు: కనిగిరి పట్టణంలోని పవిత్ర ఫంక్షన్ హాల్ నందు శనివారం హనుమంతుని పాడు మండల ఎస్సై.జి.కృష్ణపావని, రాజేష్ దంపతుల వివాహ వేడుకకు ముఖ్య అతిథులుగా మండల ఎంపీటీసీ ఉడుముల వెంకట సుబ్బా రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. మండల దళిత నాయకులు కత్తి తిరుపాలు, ఉప సర్పంచ్ కత్తి కిషోర్ బాబు, జగదాబి కొండమరాజు, లక్ష్మీనారా యణ,కత్తి అజయ్, మల్లెల మోష, కత్తి ఎజ్రా మరియు తదితరులు పాల్గొన్నారు.

వాహనాలు తనిఖీ

విశాలాంధ్ర-పొన్నలూరు : మండలంలో స్థానిక ఎస్సై డి రాజారావు తన సిబ్బందితో పలు ప్రాంతాలలో వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సరైన పత్రాలు లేని వాహనాలను తనిఖీ చేసి జరిమానా విధించారు. వాహనదారులందరూ హెల్మెట్ తప్పనిసరిగా వాడాలని సూచించారు.

వర్ల రామయ్యను కలిసిన బాబూరావు

విశాలాంధ్ర-పుల్లలచెరువు: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి వర్ల రామయ్యను ఎర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగు యువత అధికార ప్రతినిధి వర్ల బాబూరావు రాష్ట్ర టీడీపీ కార్యాలయంలో ఆదివారం కలి శారు. మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ జాతీ య అధ్యక్షులు నారా చంద్రబాబు నియోజకవర్గ కేంద్ర పర్యటనను విజయ వంతం చేయడంలో నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ గూడూరి ఏరిక్షన్ బాబు కష్టపడ్డాడని వర్ల రామయ్య తెలిపారు. అందరూ ఏరిక్షన్ బాబులా కష్టపడి పార్టీ కోసం పనిచేయాలని రామయ్య హితవు పలికారు. రాష్ట్రంలో టీడీపీ మొదటి అభ్యర్థిని ప్రకటించిన స్థానం ఎర్రగొండ పాలెం కావడం విశేషం.

చిన్నం సుబ్బారావు చిత్రపటానికి ఘన నివాళి

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు: మండ లంలోని మద్దిరాల ముప్పాళ్ళ గ్రామ తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయ కులు చిన్నం శ్రీనివాసరావు తండ్రి చిన్నం సుబ్బారావు ఇటీవల అనారోగ్యం తో మృతి చెందారు. సుబ్బారావు దశ దినకర్మ కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సంతనూతలపాడు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, టీడీపీ ఇన్‌ఛార్జ్ బి.ఎన్.విజయ్ కుమార్ పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలతో ఘన నివాళులర్పించారు. వారి వెంట మండల మాజీ జడ్పీటీసీ షైక్ ఖాజావలి, రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజేషన్ సెక్రటరీ పెంట్యాల సురేష్, గ్రామ పార్టీ అధ్యక్షులు వాసు, కనగాల శ్రీనివాసరావు, పార్లమెంట్ బీసీ సెక్రటరీ సెల్వం, పోకూరి నాగరాజు, పార్లమెంట్ సాంస్కృతిక విభాగ సెక్రటరీ నందిగం కోటయ్య, నెప్పల శివకృష్ణ, పులిపాటి బాబు,తదితరులు పాల్గొన్నారు.

ప్రసన్నాంజనేయ స్వామి వార్షికోత్సవం

విశాలాంధ్ర-ముండ్లమూరు : ప్రసన్నాం జనేయ వార్షికోత్సవం ఆదివారం సంద డిగా సాగింది. భక్తులు స్వామి దర్శనా నికి అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఉదయం 6గం. నుంచే సహస్రనామ, గణపతి, పుణ్యాహవాచనం, పూజలు చేశారు. అనంతరం అంజనేయునికి క్షీరాభిషేకం చేసి తమలపాకులతో అర్చన నిర్వహించారు. కోరన్న కోర్కెలు తీర్చే దైవంగా ప్రసిద్ధి చెందిన స్వామివారికి మొక్కులు తీర్చుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో మండుటెండలోను తరలివచ్చారు. మండలంలోని పసుపుగల్లు, ఉలగల్లు, పులిపాడు, బొప్పూడివారిపాలెం, ఈదర, భీమవరం, పూరిమెట్ల, వేంపాడు, పోలవరం, శంకరాపురం తదితర గ్రామాలలోని ఆలయాలలో భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు ఆలయాల వద్ద భక్తులు భజనలు చేశారు.

మదర్ సేవా సమితి ఆధ్వర్యంలో మదర్స్ డే వేడుకలు

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి మదర్ సేవా సమితి ఆధ్వర్యంలో ఆదివారం గార్లపేట రోడ్‌లోని వృద్ధుల ఆశ్రమం నందు మదర్స్ డే వేడుకలు జరిగాయి. వృద్ధాశ్రమంలోని మాతృమూర్తులచే కేక్ కట్ చేయడం జరుగుతుంది. మదర్ సేవా సమితి గౌరవ అధ్యక్షులు సయ్యద్ యాసిన్ వృద్ధులుకు అల్పాహారాన్ని అందించారు. ఈ సంధర్భంగా మదర్ సేవా సమితి అధ్యక్ష, కార్యదర్శులు సయ్యద్ నాయబ్ రసూల్, పసుపులేటి అరుణోధర్ మాట్లాడుతూ తమ బిడ్డల జీవితాల కోసం సర్వస్వము దారపోసి వారి ఉన్నతికి పాటుపడిన ఎందరో మాతృమూర్తులు నేడు వృద్ధాప్యంలో కన్న బిడ్డలకు దూరంగా జీవితాన్ని వెళ్ళదీస్తున్నారన్నారు. మదర్ సేవా సమితి ఆధ్వర్యంలో బార్ కౌన్సిల్ అధ్యక్షులు పాశం పిచ్చయ్య వృద్ధులకు చీరలు పంపిణీ చేయడం జరిగింది. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం కార్యదర్శి ఈర్ల విజయరామరాజు, బీసీ సంఘ నియోజకవర్గ నాయకులు కేతన బోయిన పెద్దన్న, మదర్ సేవాసమితి ఉపాధ్యక్షులు ఆర్.ఎం.పి డాక్టర్ పచ్చవ వెంకట చంద్రశేఖర్, కనిగిరి మున్సిపాలిటీ మాజీ కో ఆప్షన్ నెంబర్ పీర్ల మస్తాన్వలి, ఆర్ఎంపీ చెంచులు, మదర్ సేవా సమితి సభ్యులు బేరి భాస్కర్‌రెడ్డి, మదర్ సేవ సమితి కోశాధికారి కోమటికుంట్ల బాబురావు, కోమటికుంట్ల శ్రీను, కంటూ గురవయ్య, ఆర్యవైశ్య నాయకులు వాగి చర్ల వెంకటేశ్వర్లు, వృధాశ్రమ నిర్వాహకులు రంగనాయకులు గార్లు పాల్గొన్నారు.

ప్రభుత్వాలు రైతులను మోసం చేస్తున్నాయి

విశాలాంధ్ర-త్రిపురాంతకం : ప్రభుత్వాలు రైతును మోసం చేస్తున్నాయని ఏపీ రైతు సంఘం అధ్యక్ష కార్యదర్శులు హనుమారెడ్డి, శ్రీనివాస్ అన్నారు. త్రిపురాంతకం మండ లంలోని రాజుపాలెం, శ్రీనివాస నగర్, గాంధీ నగర గ్రామాల్లో రైతు సంఘం సభ్యత్వ నమోదు ప్రక్రియ చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ రైతులను రాజకీయ పార్టీలు అన్ని విధాలుగా మోసం చేస్తున్నాయని అన్నారు. ఎన్నికల సమయం లో రైతులు దేశానికి వెన్నెముక, తాము రైతు కుటుం బాల నుండి వచినవా రమని నమ్మ బలికి వారిని మోసం చేస్తున్నారన్నారు. ఎన్నికల్లో రైతులకు ప్రత్యేక హామీలు ఇచ్చి వారి ఓట్లతో గెలు పొంది వారిని మరచి పోతున్నారు. స్వామినాదన్ సిఫార్సులు అమలు పరిస్తే రైతులకు మేలు జరుగు తుందని, స్వామినాదన్ కమీషన్ సిఫార సులు అమలు పరచకుండా వుండేందుకు ప్రభుత్వాలు న్యాయ స్థానాలను ఆశ్రయించి తాము అమలు చేయలేమని చేతులు దులుపుకున్నారని తెలిపారు. పంజాబ్ చెం దిన రైతులు అనేకమంది ప్రాణ త్యాగాల వలన నల్లచటల నిలుపుదల జరిగిందని గుర్తు చేశారు. రైతులు సంఘాల ద్వారా ఉద్యమించాలి లేకపోతే రైతులకు తీవ్రనష్టం జరుగుతుందన్నారు. పంట పండించే రైతులు పంట దర నిర్ణయించ లేకపోతు న్నారని కార్పొరేట్ శక్తులు నిర్ణయి స్తుందని, గతంలో ఒక వ్యాపారికి కొంత ధాన్యం కొనుగోలు పరిమితి వుండేదని ఇప్పుడు ఎంత అయినా ధాన్యం కొనుగోలు చేసి నిల్వ వుంచుకోవచని అన్నారు. ఈ చట్టం ముఖ్య ఉద్దేశం కార్పొరేట్ శక్తులకు ధరల నియంత్రణ ఇవ్వటమేనన్నారు. రైతు సంఘం సభ్యులుగా చేరాలని రానున్న రోజుల్లో జరుగు సభలలో జరుగు పాల్గొని రైతులకు జరుగుతున్న అన్యాయాన్ని తెలుసుకొని ఉద్యమించాలన్నారు. సీపీఐ మండల కార్యదర్శి బాణాల రామయ్య, రైతులు గణ పతి, ఆంజనేయులు, సుబ్బా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

వామ్మో.... మామిడి పండ్లు ఇంకేమి కొంటాం

విశాలాంధ్ర-ముండ్లమూరు : వేసవికాలం వచ్చిందంటే గుర్తుకు వచ్చేది మామిడి పండ్లు. ఈ ఏడాది వర్షాలు ఎక్కువగా పడి దిగుబడులు పెరిగాయి. ధర కూడా ఎక్కువగా ఉంది. విజయవాడ, కోడూరు, మామిడి పండ్లు కేజీ 80నుండి 100 రూపాయలు అమ్ముతుండగా ఉలవపాడు మామిడి పండ్లు ఒక కేజీ 150 రూపాయలుగా విక్రయిస్తున్నారు. కేజీకి వచ్చి పెద్ద కాయ అయితే ఒకటి. చిన్న కాయలు అయితే రెండుగా తూగుతున్నాయి. ఒక్కొక్క కాయ 80 రూపాయల నుండి 150 రూపాయల వరకు ధర పలుకుతుంది. సామాన్య మానవుడు కొనలేక పోతున్నాడు. డజను 1000 రూపాయల నుండి 1800 వందల వరకు ధర పలుకుతోంది. ఉలవపాడు మామిడికాయకు మంచి ధర కేజీ 150 ఉండటంతో ఆశించిన స్థాయిలో అమ్మకాలు లేవని వ్యాపారస్తులు తెలుపుతున్నారు.

భక్తులకు అన్నదానం

విశాలాంధ్ర-చీమకుర్తి : పట్టణంలోని మెయిన్ రోడ్డులో ఉన్న శ్రీ అభయా ంజనేయ స్వామి ఆలయం నందు హను మాన్ జయంతిని ఘనంగా నిర్వహిం చారు. తెల్లవారుజామునుండే భక్తులు అభి షేకాలు పూజలు ప్రారంభమైనవి. ఏఎంసీ మాజీ చైర్మన్ మారం వెంకారెడ్డి ఆల యంలో ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. అన్నదాన కార్య క్రమాన్ని మారం వెంకారెడ్డి ప్రారంభిం చారు. సాయంత్రం ఐదు గంటల నుండి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన రథంలో స్వామి వారిని ఉంచి గ్రామోత్స వాన్ని నిర్వహిం చారు.మండలంలోని కేవి పాలెం గ్రామం నందు గల శ్రీ ప్రసన్నా ంజనేయ స్వామి తిరుణాల సందర్భంగా మండలంలోని అనేక గ్రామాల నుండి భక్తులు పూజలలో పాల్గొన్నారు. ప్రతి ఏడాది మే 14 తేదీ న స్వామి వారి వార్షిక తిరుణాలను ఘనంగా నిర్వహించడం ఇక్కడ ఆనవాయితీగా వస్తుంది. వైయస్సార్ పార్టీ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ విద్యుత్ ప్రభలను, సాంస్కృతిక కార్యక్ర మాలను ఏర్పాటు చేశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు జరగకుండా ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేశారు.

జగనన్న కాలనీల భూఅభివృద్ధి పనుల్లో రూ.200 కోట్ల అవినీతి

-సమాచార హక్కు చట్టం ద్వారా వివరాలు అడిగినా అధికారుల నిర్లక్ష్యం
-టిఎన్ఎస్ఎఫ్ మాజీ జిల్లా అధ్యక్షులు కాటూరి వెంకటేశ్వర్లు ధ్వజం

విశాలాంధ్ర-ఒంగోలు: ఉమ్మడి ప్రకాశంజిల్లాలో జగనన్న కాలనీల భూ అభివృద్ధి పనులలో రూ.200 కోట్లకుపైగా అవినీతి జరిగిందని, దీనికి జిల్లా అధికారులు, ప్రభుత్వం, ప్రజా ప్రతినిధులు పూర్తి బాధ్యత వహించాలని తెలుగు నాడు విద్యార్థి సంఘం జిల్లా మాజీ అధ్యక్షులు కాటూరి వెంకటేశ్వర్లు ఆరోపించారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం వెంకటేశ్వర్లు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గంగ వరపు ప్రదీప్ కుమార్ , 2021 వ సంవత్సరము ఏప్రిల్ లో సమాచార హక్కు చట్టం క్రింద ఇళ్ల స్థలముల అభివృద్ధి పనుల గురించి అడిగి ఉన్నారన్నారు. ఐతే 56 మండలాలకు సంబంధించి ఇప్పటి వరకు అధికారులు ఎటువంటి సమాచారాన్ని ఇవ్వలేదన్నారు. దీనిపై ఇప్పటివరకు సమా చార హక్కు కమిషన్ కార్యాలయం మూడు సార్లు విచారణ జరిపి ఇన్ఫర్మేషన్ ఇవ్వండని, అవసరమైతే రికార్డ్స్ చూసుకోడానికి అవకాశం కల్పించండని కమిషన్ 2022జూన్ 3వ తేదీన సంబధిత అధికారులకు ఉత్తర్వులు ఇచ్చింద న్నారు. కానీ జిల్లా నీటి యాజమాన్య సంస్థ ఆ ఉత్తర్వులను పట్టించుకోలేదన్నారు. మళ్లీ కమి షన్ తలుపు తట్టగా ఫిబ్రవరి 2023లో మండల ంలో తనిఖీ చేసుకొ నుటకు తేదీలు ఇవ్వవలసి నదిగా జిల్లా నీటియాజమాన్య సంస్థ కి ఆదేశాలు ఇచ్చారన్నారు. జిల్లా నీటి యాజ మాన్య సంస్థ అధికారులు మండలాల వారీగా తేదీలు ఇచ్చారన్నారు. కానీ మండల అధికా రులు రికార్డ్స్ ఇవ్వడానికి ఇష్టపడటం లేదన్నారు. ముఖ్యంగా మెటీరియల్ బిల్లులు, ఓచర్లు ఇవ్వటం లేదన్నారు.అవి లేకపోతే లేవు అని రాసివ్వటానికి కూడా ముందుకు రావటం లేదన్నారు. జిల్లా మొత్తం మీద బిల్లులు లేకుండా రూ.200 కోట్లు పేమెంట్ డ్రాచేయటం జరిగిం దన్నారు. కొన్నిచోట్ల దొంగ బిల్లులు పెట్టి పేమె ంట్ చేసారన్నారు. వాటిని సర్టిఫై చేయమని అధి కారులను కోరితే పీడీ ఇవ్వవద్దని ఆదేశాలు జారీ చేశారని మండల అధికారులు చెప్తున్నారన్నారు. అవినీతి భారీ ఎత్తున జరిగింది కాబట్టే అధికా రులు సర్టిఫై చేసి డాక్యుమెంట్‌లు ఇవ్వటం లేద న్నారు. ఒక్క కొత్త పట్నం మండల ంలోనే గ్రావె ల్‌కు రూ.25లక్షలు వరకు బిల్లులు పెట్టార న్నారు. ఒక్క బిల్లుపై కూడా ఎంపిడిఓ పాస్ ఆర్డర్‌గాని, సంతకాలు గాని లేవన్నారు. రాబో యే రోజులలో సమాచారం ఇవ్వకపోతే హై కోర్ట్ కి వెళ్లే ఆలోచనలో ఉన్నట్లు తెలిపారు.

సృష్టిలో అమ్మను మించిన దైవం లేదు

విశాలాంధ్ర-ఒంగోలు : ఈ చరాచర జగత్తులో నవమా సాలు మోసి సృష్టికి ప్రతి సృష్టి చేసే అమ్మని మించిన దైవం లేదని అరవింద సూపర్ హాస్పిటల్ డాక్టర్ ఎన్ భాను తేజ అన్నారు. 91 ఏళ్ళ మండవ చెంచ మ్మ ఇటీవల తీవ్ర అనారో గ్యానికి గురై కోలుకుని మాతృ దినోత్సవం సందర్భంగా ఒంగోలు అరవింద సూపర్ హాస్పిటల్ నందు కుటుంబ సభ్యులు కేక్ కట్ చేయించి మాతృ దినోత్సవ వేడుకలు జరిపారు. ఈ సందర్భంగా ఒంగోలు డాక్టర్ మందలపు నరేంద్రబాబు మాట్లాడుతూ ఈ సృష్టిలోని అన్ని ప్రాణులలో మాతృత్వాన్ని మోసి, బిడ్డకి జన్మనిచ్చే ప్రతి ప్రాణిలోని ప్రతి తల్లి దైవంతో సమానమన్నారు. వీరి తల్లి మాతృ దినోత్సవం రోజున పూర్తిగా కోలుకొన్న ందుకు వారి అమ్మచే కేక్ కట్ చేంయించి,మిఠాయిలు పంచడం వీళ్ళకు తల్లి పట్ల ప్రేమని చూస్తుంటే ఎంతో ఆనందంగా ఉందన్నారు. కుమారుడు మండవ రామాంజనేయులు, కోడలు లక్ష్మి, కుమార్తెలు మారెళ్ళ వెంకట సుబ్బమ్మ, కాటూరి సంజీవ, మోహన్‌రావు, ఇతర కుటుంబ సభ్యులు, ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మారెళ్ళ సుబ్బారావు రాజేశ్వరి, చిలకమ్మ, సమత, విజయలక్ష్మి తదితరులు ఈ మాతృ దినోత్సవ వేడుకలలో పాల్గొన్నారు.

వైభవంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

పూర్వ విద్యార్థుల సమావేశంలో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి పట్టణంలోని ఎల్ఎం కె హైస్కూల్లో 1988-93 బ్యాచ్ కి చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను వేదిక మీదకు పూర్వ విద్యార్థులు ఘనంగా స్వాగతం పలికారు. జ్యోతి ప్రజ్వలన గావించి ప్రార్థన గీతంతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. అమరులైన విద్యార్థులకు, ఉపాధ్యాయులకు నివాళు లర్పించారు. గురు దేవుల ను పూర్వ విద్యార్థులు ఘనంగా సత్కరించి ఆశీర్వ చనాలను అందుకోవటం జరిగింది. ఉపాధ్యాయులు కే వెంకటేశ్వర్ రెడ్డి, ఎం బ్రహ్మయ్య, ఎస్ అచ్చిరెడ్డి, విసి రామశాస్త్రి, నారయ్య, శర్మ, ఏ బ్రహ్మయ్య ఉపాధ్యాయిని అరుణ మరియు నాన్ టీచింగ్ స్టాఫ్ మాట్లాడుతూ తాము విద్యాబుద్ధులు చెప్పిన విద్యార్థులందరూ ప్రయోజకులై 30 సంవత్సరాల తర్వాత ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించి తమని గుర్తుపెట్టుకుని సత్కరించి ఆశీర్వచనాలు అందుకోవడం సంతోషకరమన్నారు. చిన్ననాటి స్మృతులను, జ్ఞాపకాలను, చిలిపి చేష్టలను, అల్లరి పనులను ఒకరికి ఒకరు గుర్తుతెచ్చుకొని ఆత్మీయ ంగా పలకరించుకుని ఆనందంగా గడి పారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు వారి యొక్క చిన్ననాటి జ్ఞాపకాలను నేడు వారు ఉన్న స్థితి గతు లను అభ్యున్నతిని అభిప్రాయాలను మిత్రుల ంద˘రితో పంచుకోవడం జరిగింది. ఎల్ఎంకె హైస్కూల్లో చదవడం వలన తాము ఉన్నత స్థాయికి చేరడానికి కారణమైందని ఆనం దాన్ని వ్యక్తం చేశారు. ఎల్ఎ ంకె 93 బ్యాచ్‌కి ఒక క్రేజ్ ఉందని అది ఎప్పటికీ నిలిచి ఉండేలా పూర్వ విద్యార్థులందరూ కృషి చేయడం జరుగు తుందని తెలిపారు. భవిష్యత్తులో మంచి సామాజిక సేవా కార్యక్రమాలతో 93 బ్యాచ్ కి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావడం జరుగు తుందని పేర్కొన్నారు. పూర్వ విద్యార్థులు సంతో షంగా గడిపారు. వివిధ ప్రాంతాల నుంచి ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి విచ్చేసి విజయవంతం చేసిన పూర్వ విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించిన ఉప్పుగుండూరు నాయకులు

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం అని నియోజకవర్గలలో ఎమ్మె ల్యేలు, ఇన్‌ఛార్జీలు నిర్వహించారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు సంతనూతలపాడు నియోజ కవర్గ శాసనసభ్యులు టిజెఆర్ సుధాకర్ బాబు మొదలు పెట్టిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం సంవత్సర కాలం పూర్తి చేసుకున్నారు. అంతేకాకుండా 175 మందిలో మొదటి స్థానంలో ఉండటంతో నియోజకవర్గంలోని వైసీపీ నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా ఉప్పుగుండూరు గ్రామ వైసిపి నాయకులు ఉప్పుగుండూరు గ్రామ పార్టీ అధ్యక్షులు మాదాసు రాంబాబు, పిఏసి ఎస్ చైర్మన్ ఉప్పుగుండూరి వాసు, కొంజేటి సురేష్ బాబు వైఎస్సార్ విజయ భవన్‌లో ఆదివారం కలుసి కేక్ తినిపించి శాలువాతో ఘనంగా సత్కరించారు. నాయకులు మాట్లా డుతూ రానున్న ఎన్నికల్లో సంతనూతలపాడు నియోజక వర్గం లో నాయకులు కార్యకర్తలు అందరూ కలిసి ఎమ్మెల్యే సుధా కర్ బాబును మళ్లీ భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు.

లోకేష్ పాదయాత్రకు మద్దతుగా గిద్దలూరులో సంఘీభావ పాదయాత్ర

విశాలాంధ్ర-గిద్దలూరు : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర దిగ్విజయంగా వంద రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా వారికీ అభినందనలు తెలుపుతూ గిద్దలూరు టీడీపీ ఇంచార్జ్ ముత్తుముల అశోక్‌రెడ్డి సోమవారం సాయంత్రం 4 గంటలకు సంఘీభావ పాదయాత్ర నిర్వహించనున్నారు. ఈ సంఘీభావ పాదయాత్ర గిద్దలూరు మండలంలోని కొంగలవీడు గ్రామంలో శ్రీ అంకాలమ్మ దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కొంగలవీడు నుండి బయలుదేరి, టైలర్స్ కాలనీ, పట్టణంలోని 7వ వార్డు, గాంధీ బొమ్మ సెంటర్, అమ్మవారిశాల, క్లబ్ రోడ్డుల మీదుగా అంబేద్కర్ విగ్రహం వరకు కొనసాగుతుందని అశోక్‌రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

అక్రమ మద్యం స్వాధీనం

విశాలాంధ్ర-సింగరాయకొండ: స్థానిక పశువుల సంత వద్ద సింగరాయకొండ పోలీసులు ఆది వారం 12 మద్యం బాటిల్లను స్వాధీన పరుచుకున్నా రు. ఆళ్ల రవీంద్రరెడ్డి అనే వ్యక్తి ఎటువంటి అనుమతులు లేకుం డా మద్యం విక్రయిస్తున్నట్లు పోలీ సులకు అందిన సమాచారం బాటిల్లను స్వాధీనం చేసు కున్నట్లు సబ్ ఇన్స్పెక్టర్ ఫాతిమా తెలిపారు.

రైతు సంఘం నియోజకవర్గ మహాసభను విజయవంతం చేయండి

రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వి హనుమారెడ్డి

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : పుల్లలచెరువు మండలంలోని కుందంపల్లె గ్రామంలో జూన్ 4వ తేదీన జరిగే రైతు సంఘం నియోజకవర్గ మహాసభను విజయవంతం చేయాలని రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వి హనుమారెడ్డి పిలుపునిచ్చారు. శనివారం రైతు సంఘం ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వి హనుమారెడ్డి మాట్లాడుతూ పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు పరిధిలో ఉన్న పుల్లలచెరువు మండలంలోని చిన్న కందలేరు, టీ5 కాలువ పనులు చేపట్టాలని, కాగితాలకే పరిమితం అయిందని, పనులు చేపట్టడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దేవుండ్ల శ్రీనివాసులు, సీపీఐ సీనియర్ నాయకులు టీసీ హెచ్ చెన్నయ్య, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కెవి కృష్ణ గౌడ్, నియోజకవర్గ సహాయ కార్యదర్శి జి గురునాథం, త్రిపురాంతకం మండల కార్యదర్శి బాణాల రామయ్య, సీపీఐ నాయకులు గుంటూరు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

విశాలాంధ్ర-తర్లుపాడు : మండల కేంద్రమైన తర్లుపాడులోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1992-1993వ సంవత్సరంలో పదో తరగతి చదివిన బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమాన్ని ఆదివారం ఏర్పాటు చేశారు. సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల జడ్పీటిసి వెన్న ఇందిరా హనుమారెడ్డిలు, మండల ఎంపీపీ ఎస్ భూలక్ష్మి సుబ్బారెడ్డిలు, గ్రామ సర్పంచ్ పి వరాలు పాల్గొన్నారు. 30 సంవత్సరాల తర్వాత కలుసుకున్న విద్యార్థులు అందరూ ఆ సమయంలో వారికి విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను గౌరవంగా సభకు ఆహ్వానించి వారిని దుశ్శాలువాలతో ఘనంగా సన్మానించారు. ముందుగా జడ్పీటిసి, ఎంపీపీలు సంయుక్తంగా మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు చేయడం పూర్వపు జ్ఞాపకాలను మెమరీ చేసు కోవడం చాలా ఆనందదాయకంగా ఉందన్నారు. ఇలా చేసుకోవడం సాంప్రదాయ బద్ధంగా మంచి ఉద్దేశమని పలువురు ప్రసంగించారు. ఉపాధ్యా యులతో పాటు, మరికొందరు విద్యార్థులు కూడా ప్రసంగించారు. ఈ కార్య క్రమానికి సుమారుగా వందమంది బాలురు, బాలికలు హాజరు కావడం విశేషం. అనంతరం పూర్వ విద్యార్థుల కమిటీగా ఏర్పడి పాఠశాల అభివృద్ధికి తోడ్పడేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో దొండపాడు రామిరెడ్డి, ఎస్కే యూసుఫ్, పోలేపల్లి జనార్ధనరావు, కసెట్టి రాము నజీర్, సుకూర్‌లతోపాటు వివిధ ప్రాంతాల్లో స్థిరపడ్డ సుమారు 100 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

వివాహా వేడుకలో గిద్దలూరు నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ నాయకులు పిడతలప్రవీణ్‌కుమార్‌రెడ్డి

విశాలాంధ్ర-గిద్దలూరు: పట్టణములో సీతారామ ఫంక్షన్ హాల్‌లో మునగాల రామసుబ్బారెడ్డి(హెడ్మాస్టర్) కుమారుడి వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన గిద్దలూరు నియోజకవర్గ వైఎస్ఆర్సిపి నాయకులు పిడతల ప్రవీణ్ కుమార్‌రెడ్డి. ఈ కార్యక్రమంలో మునగాల రామసుబ్బారెడ్డి, రంగారెడ్డి, పి.శంకర్‌రెడ్డి, ఎం.వెంకటరామిరెడ్డి, శివారెడ్డి మరియు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

షేక్ షారిక్ పుట్టినరోజు అన్నదానం

విశాలాంధ్ర-సింగరాయకొండ : పకీరు పాలెమునకు చెందిన మహిళా కానిస్టేబుల్ రేష్మ కుమారుడు షారిక్ పుట్టినరోజు ఆదివారం శానంపూడి గ్రామం గిరిజన కాలనీ చిన్నారులకు అన్నదానం చేశారు. ఇదే విధంగా తన కుమారుని చిన్నతనం నుండి ప్రతి పుట్టినరోజుకి ఇలానే చేస్తున్నారు. అంతేకాకుండా తను పని చేసే ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న బాలికల వసతి గృహాలను సందర్శిస్తూ తల్లిదండ్రులు లేని బాలికలను చేరదీసి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో తన కుటుంబ సభ్యులు మరియు న్యాయ సేవా సహాయకులు పంతగాని వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

"దాసరి" వివాహానికి హాజరైన డా. అన్నా కృష్ణ చైతన్య

విశాలాంధ్ర-కొమరోలు: కొమరోలు మండలం చింతలపల్లి పంచాయతీ వర్ధనపల్లి గ్రామానికి చెందిన దాసరి వారి వివాహానికి హాజరై నూతన వధూ వరులు నారాయణ విజయ లక్ష్మిలను గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా రాంబాబు తన యుడు డాక్టర్ అన్నా కృష్ణ చైతన్య ఆశీర్వదించారు. చింతల పల్లె మాజీ సర్పంచ్ సారె జనార్ధన్ నాయుడు, పుల్లరెడ్డిపల్లె సర్పంచ్ వైజా నారా యణరెడ్డి, వైస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కోటా సత్యమాంబ దేవికి మొక్కులు తీర్చుకున్న భక్తులు

విశాలాంధ్ర-కంభం : కంభంలో నివాసం ఉంటున్న సోమిశెట్టి నారాయణ అనే వ్యక్తి తన కుటుంబ సభ్యులు మరియు బంధు వులతో కలసి బేస్తవారిపేట మండలం గొట్టమిక్కు సమీపంలో వెలసిన శ్రీ శ్రీ కోటా సత్య మాంబ దేవాలయానికి తమకు మొక్కుబడి తీర్చుకునేందుకు ఎడ్లబండి కట్టుకొని కల శాలు ఎత్తుకొని మేళతాళాలతో సేవ చేసు కుంటూ అమ్మవారి దేవలయానికి వెళ్ళారు. అమ్మవారి ఈ ప్రాంతంలో బాగ ప్రసిద్ధి గావించటంతో ఈ దేవాల యానికి వందలాది మంది భక్తులతో పోటెత్తి పోత ంది. ఈ అమ్మవారిని దర్శించుకొని కోరు కున్న కోరికలను భక్తులకు నెరవేరటంతో ఈ ప్రాంతంలో వారే కాకుండా ఇతర ప్రాంతాలనుండి తరలి వచ్చి అమ్మవారికి పసుపు, కుంకుమ, కొబ్బరికాయలను సమర్పి ంచి తీర్థప్రసాదాలను స్వీకరించి అమ్మవారి కృపకు పాత్రులు అవుతున్నారు.

ఉత్తరాదికారి స్వాత్మానందేంద్ర స్వామి ఆశీస్సులు అందుకున్న రాష్ట్ర మాజీమంత్రులు బాలినేని శ్రీనివాసరెడ్డి, శిద్దా రాఘవరావు

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : విశాఖ శ్రీ శారదా పీఠం ఉత్తరాధికారి శ్రీశ్రీశ్రీ స్వాత్మా నందేంద్ర స్వామి వారు మాజీమంత్రి శిద్దా రాఘవరావు ఒంగోలులోని వారి నివాసానికి ఆదివారం విచ్చేసిన సందర్భంగా రాష్ట్ర మాజీమంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి స్వామి వారి ఆశీస్సులు అందుకున్నారు. ఈ సందర్భంగా స్వాత్మానందేంద్ర స్వామి వారు బాలినేని శ్రీనివాసరెడ్డికి, శిద్దా రాఘవరావు దంపతులకు ఉమా మహేశ్వరస్వామి వారి శేష వస్త్రాలు, తీర్థప్రసాదాలు, కుంకుమ అందచేశారు.

హనుమాన్ జయంతి సందర్భంగా తిమ్మాపురం గ్రామంలో ఎడ్ల బండ్ల పోటీలు

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : మండల ంలోని తిమ్మాపురం గ్రామంలో హను మాన్ జయంతిని పురస్కరించుకొని ఆదివారం ఎడ్ల బండలాగుడు పోటీ లను నిర్వహించారు. ఈ బండలా గుడు పోటీలను ఆసక్తికరంగా ప్రజలు తిలకించారు. బండలాగుడు పోటీల లో మొదటి బహుమతిగా కంభం మండలం సూరేపల్లి గ్రామానికి చెందిన, సీతారెడ్డి ఎడ్లు 2,151 అడుగులు బండలాగి మొదటి బహుమతిని గెలుచుకున్నారు.

బహుమతి ప్రధానం :

ఎన్ వెంకటేశ్వర్లు 20000 రూ.లు బహుమతి ప్రధానం చేశారు. ద్వితీయ బహుమతిగా తిమ్మాపురం గ్రామానికి చెందిన మండ్ల వెంకటే శ్వర్లు చెందిన ఎద్దులు ఒక వెయ్యి 23 అడుగులు లాగి ద్వితీయ బహుమతిగా 10 వేల రూపాయల నగదును గ్రామ కమిటీ ఆధ్వర్యంలో బహుకరించారు. తృతీయ బహు మతిగా తిమ్మాపురం గ్రామానికి చెందిన నూనె పోగు ఏసోపుకు చెందిన ఎడ్లు వెయ్యి అడు గులు లాగి తృతీయ బహుమతిని గెలుపొందాడు. పి చిన్న వెంకటయ్య 5000 రూపాయలు నగదును బహుమతికి అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : దోర్నాలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో ఆంజనేయ స్వామి గుడిలో మరియు ఫారెస్ట్ గణపతి వద్ద శ్రీ ఆంజనేయ స్వామి కి, మరియు మండలంలోని పలు గ్రామాలలో ఆంజనేయ స్వామి జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. వేకువ జాము నుండి ఆంజనేయ స్వామి కి, ప్రత్యేక అభిషేకాలు నిర్వ హించి, ఆకు పూజలు నిర్వహించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారికి కాయ కర్పూరం సమర్పించారు. ఫారెస్ట్ గణపతి చెక్పోస్ట్ వద్ద ఉన్న శ్రీ ఆంజనేయ స్వామి ఆలయం వద్ద, ఓంటేరు రవణ దంపతులు, మరియు రామ్మోహన్, భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

వివాహ వేడుకల్లో జడ్పీటీసీ దద్దాల

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : కనిగిరి పట్టణంలోని పవిత్ర ఫంక్షన్ హాల్ నందు శనివారం హను మంతునిపాడు మండల ఎస్సై.జి. కృష్ణపావని మరియు రాజేష్ దంప తుల వివాహ వేడుకలు జరుగు తున్న సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల జడ్పీటీసీ డాక్టర్ దద్దాల నారాయణ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గొబ్బిళ్ళ శ్రీనివాసులు, చలువాది నారాయణ, కాశయ్య మరియు తదితర వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ మాతృదినోత్సవ వేడుకలు

కేకును కట్ చేస్తున్న తల్లులు

విశాలాంధ్ర-బేస్తవారిపేట : స్థానిక బిలీవర్స్ ఈస్టన్ చర్చిలో ఆదివారం ఫాదర్ గుర్రం జాన్ రంగయ్య ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాతృదినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కేకును కట్ చేసి పంచి పెట్టారు. కార్యక్రమంలో తల్లులు పాల్గొన్నారు.

ఉచిత విద్యకు దరఖాస్తు నేడే ఆఖరి రోజు

విశాలాంధ్ర-పీసీపల్లి : పెదచెర్లోపల్లి మండలంలోని అన్ని ప్రైవేట్ పాఠశాలల్లో ఒకటో తరగతిలో విద్యను అభ్యసించేందుకు దరఖాస్తు సోమవారంతో ముగియనున్నదని మండల విద్యాశాఖ అధికారి దాసు ప్రసాద్ ఓ ప్రకటనలో తెలియజేశారు. ఐదు సంవత్సరాలు నిండిన ఏ విద్యార్థిని విద్యార్థి అయిన నేటితో దరఖాస్తుకు చివరి రోజు కాబట్టి వెంటనే సంబంధిత ఆన్లైన్‌లో దరఖాస్తు చేసుకున్నట్లయితే ప్రభుత్వమే ఫీజులు చెల్లిస్తుందని అర్హత కలిగిన విద్యార్థులు అందరూ విద్యార్థులు తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. విద్యార్థి ఆధార్ కార్డు తండ్రి ఆధార్ కార్డు మొబైల్ నెంబర్ రేషన్ కార్డు సంబంధిత పత్రాలతో ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని వివరాలకు మండల విద్యాశాఖ అధికారి 8555 947357, 9441442651 నెంబర్లను సంప్రదించాలని తెలియజేశారు.

ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-పామూరు : హనుమాన్ జయంతి వేడుకలను ఆదివారం మండలం లోని పలు గ్రామాలలో ఘనముగా నిర్వహించారు. పట్టణంలోని శ్రీ మదన వేణుగోపాలస్వామి దేవస్థానం నుండి విరువూర్ రోడ్డు లోని నాయకుడు దేవాలయం వరకు శోభ యాత్ర భక్తులు నిర్వహించారు. తూర్పు కట్టకిందపల్లి లో ఆంజనేయ స్వామి విగ్రహం వద్ద జయంతి వేడుకలు ఘనముగా నిర్వహించారు. మండల టిడిపి అధ్యక్షులు పువ్వాడ వెంకటేశ్వర్లు, తెలుగు యువత నాయకులు లక్ష్మీపురం ఎంపీటీసీ బొల్లా నరసింహారావు, పాలపర్తి వెంకటేశ్వర్లు, అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి, కోటిరెడ్డి తదితరులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

వైభవంగా హనుమాన్ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-బేస్తవారిపేట : స్థానిక దరగా రోడ్డులో వెలసిన శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయంలో ఆదివారం హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారికి సహస్రనామార్చన, ఆకుపూజ, సుప్రభాత సేవ వంటి పూజా కార్యక్రమాలు జరిగాయి. అనంతరం భక్తులు తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం దేవాలయ ప్రెసిడెంట్ సిద్దయ్య ఆధ్వర్యంలో జరిగింది.

అంధకారంలో పలు గ్రామాలు

విశాలాంధ్ర-పొన్నలూరు : మండలంలోని పలు గ్రామాల్లో రాత్రి వేళల్లో వీధిలైట్లు వెలగక ప్రజానీకం అవస్థలు పడుతున్నారు. మరికొన్నిచోట్ల పట్టపగలే వీధిలైట్లు వెలుగుతూ దర్శనమిస్తుండడంతో మరికొన్నిచోట్ల పూర్తిగా లైట్లు మాడిపోయి పనిచేయడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి గ్రామాల్లో వీధిలైట్లకు మరమ్మతులు చేపట్టాలని మండల అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు వేడుకుంటున్నారు.

ఎస్సై వివాహ వేడుకల్లో కస్తాల బాలాజీ

ఎస్సై.కృష్ణపావనిని ఆశీర్వదిస్తున్న బాలాజీ దంపతులు

విశాలాంధ్ర-హనుమంతునిపాడు: కనిగిరి పట్టణంలోని పవిత్ర ఫంక్షన్ హాల్ నందు శనివారం హనుమంతునిపాడు మండల ఎస్సై జి.కృష్ణపావని, రాజేష్ దంపతుల వివాహ వేడుకలు జరుగుతున్న సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తిమ్మారెడ్డిపల్లి వైసీపీ ఇంచార్జ్ కస్తాల బాలాజీ,మరియు వారి దంపతులు మహిళా మండలి అధ్యక్షురాలు కస్తాల బేబీ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.

భయభ్రాంతులకు గురవుతున్న ప్రజలు

విశాలాంధ్ర-పొన్నలూరు: మండలంలోని పలు గ్రామాల్లో పిచ్చికుక్కలు వీరవిహారం చేస్తున్నవి. ఇళ్లల్లో నుంచి ప్రజల బయటికి రావాలంటే భయభ్రాంతులకు గురి అవుతున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు జోక్యం చేసుకొని తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు వాపోతున్నారు.